కర్నూలు | నంద్యాల
వార్త
8 మే 2025 గురువారం పేజీలు 4

# మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘననివాళి

**- జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్**

**నంద్యాల, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి**

స్వాతంత్ర్య సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరిసీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ కొనియాడారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ బ్రిటిషర్ల దురాగతాలను అరికట్టడానికి అందరినీ ఏకంచేసి బ్రిటీషర్ల పైకి విప్లవాన్ని ప్రారంభించారన్నారు. సీతారామరాజు ఆచూకీ కోసం బ్రిటిష్ ప్రభుత్వం మన్య ంలోని గిరిజనులను లెక్కలేని ఇబ్బందులకు గురిచేయడంతో తన వల్ల సామాన్య ప్రజలు ఇబ ్బందులు పడకూడదని భావించి బయటకు రాగా 1924మే 7న బంధించి కొయ్యూరు సైనికశిబిరంలో కాల్చిచంపారన్నారు. 1922 నుంచి 1924వరకు రెండుసంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్ర్యం కోసం తృణప్రాయంగా ప్రాణాలను విడిచిన మహనీయుడన్నారు. అల్లూరి పోరాటస్ఫూర్తిని జీవితంలో అవలంభించుకుని ఉన్నతలక్ష్యాల సాధనకు కృషి చేయాలని డిఆర్ఓ సూచించారు.




# ఘనంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి ఉత్సవాలు

**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్తః**

నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో ఉన్న చిన్న అమ్మవారి శాలలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా అమ్మవారి శాలలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాని ్న నిర్వహించారు. ఈసందర ్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మితో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతిని పురస్కరించుకొని ఉదయం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా చిన్న అమ్మవారి శాల ఆలయ కమిటీ అధ్యక్షులు జూటూరు గోపాలయ్య, ఉపాధ్యక్షులు విఠల్ శెట్టి ఆలయ కమిటీ ప్రతినిధులు శేషగిరిశెట్టి, రవి, జవహర్‌బాబు, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ ్మవారు 1000 సంవత ్సరాల క్రితమే ఆర్యవైశ్య సామాజిక వర్గం కోసం జన్మించి ఆర్యవైశ్యులకు దిశ, దశ నిర్దేశం చేశారని చెప్పారు. అలాంటి తమ కులదైవం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి వేడుకలను ప్రతి సంవత ్సరం ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేశామని చెప్పారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.



# ఆకస్మికవిపత్తులపై.. మాక్‌డ్రిల్

**- మాక్‌డ్రిల్‌పై జెసి, జిల్లా ఎస్‌పి సమీక్షాసమావేశం**

**- రామ్‌నాథ్ థియేటరు వద్ద మాక్ డ్రిల్**



**నంద్యాల, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి**

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మాక్‌డ్రిల్‌నిర్వహణకు సంబంధించి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటుకల్టెరు, ఎస్‌పిలు మాట్లాడుతూ మాక్ డ్రిల్ అనేది ఉగ్రవాద దాడులు, ప్రకృతివైపరీత్యాలు, సామూహిక ప్రమాదాల వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు ఆకస్మికవిపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. మాక్‌డ్రిల్‌నిర ్వహణకు కలెక్టరేట్‌లో కంట్రోలురూం ఏర్పాటుచేయాలని డిఆర్ఓ రామునాయక్‌ను జాయింటుకలెక్టరు ఆదేశించారు. అదేవిధంగా వైద్యశాఖ 108వాహనాలు, స్ట్రెచర్‌లను, అత్యవసర మెడికల్ అధికారులను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. మాక్ డ్రిల్స్ విపత్తు నిర్వహణ ప్రమాదం సంభవించినప్పుడు ఏ రీతిలో అనుసరిస్తామో అదే రీతిలో నిర్వహించాలని అగ్నిమాపక సిబ్బందిని ఆదేశించారు. విపత్తు ఎదుర్కొనే సమయంలో ప్రజలంతా ఒకచోట గుమికూడకుండ చర్యలు తీసుకోవాలని జాయింటుకలెక్టరు, జిల్లా ఎస్‌పి, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలు పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రజాస్థలాల్లో నిర్వహించడం ద్వారా అందరు విపత్తు సమయంలో సరైన చర్యలు తీసుకుంటారని జెసి, జిల్లా ఎస్‌పిలు తెలియజేశారు.

**రామ్‌నాథ్ థియేటర్ సర్కిల్ మాక్ డ్రిల్ నిర్వహణ:**

బుధవారం నంద్యాల పట్టణంలోని రామ్‌నాథ్‌సెంటర్‌లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు, ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్‌డ్రిల్ నిర్వహణ కార్యక్రమం సంబంధిత అధికారులు కళ్లకు కట్టినట్లు చూపించారు. మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితులను అనుకరించే సాంకేతికశిక్షణ కార్యక్రమమని ఈ తరహా మాక్ డ్రిల్స్ విపత్తులు, అత్యవసర సంఘటనల సమయంలో సన్నద్ధతను పెంచడానికి ఉపకరిస్తుందని మాక్‌డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధత గణనీయంగా మెరుగుపడుతుందని జెసి, జిల్లా ఎస్‌పిలు తెలియజేశారు. ఈ డ్రిల్ ద్వారా అత ్యవసరసేవలైన అగ్నిమాపకదళం, పోలీసులు, వైద్యబృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఇదివాస్తవ సంఘటనల్లో సమర్థవంతమైన రక్షణచర్యలకు దోహదపడుతుందన్నారు. మాక్‌డ్రిల్స్ ద్వారా భవిష్యత్తులో జరిగే నష్టాన్ని అరికట్ట వచ్చునని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎఎస్‌పి మందజవాలి ఆల్ఫోన్స్, డిఆర్ఓ రామునాయక్, నంద్యాల ఆర్‌డిఓ విశ్వనాథ్, పట్టణ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్లు, తహశీల్దార్లు, సాయుధబలగాలు, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా శ్రీవాసవీ జయంతోత్సవ వేడుకలు

**బనగానపల్లె, మే 7, ప్రభాతవార్తః**

పట్టణంలో కొండపేట శ్రీవాసవీ కన్య కాపరమేశ్వరీదేవి దేవస్థానంలో బుధవారం ఆర్యవైశ్య కులదేవత శ్రీవాసవీమాత జయంతోత ్సవాలు 14వ వార్షికోత ్సవ వేడుకలు అత్యంత వైభవంగా బుధవారం జరిగాయి. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గాధంశెట్టి వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ వెంకటసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి గుండా రవికుమార్‌ల ఆధ్వర ్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు వేదమంత్రోశ్చరణల మధ్య ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, 108 కలశాలతో అభిషేకం, పంచామృతాభిషేకం, తిరుమంజన్ సేవ, ఉత్స వ విగ్రహాలకు పాలాభిషేకం, రాత్రి అమ్మవారికి పూలంగిసేవ, కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం పెద్దలు గుండా శ్రీనివాసులు, నూకల సుబ్బయ్య, నల్లగట్ల వెంకటేశ్వర్లు, నూకల విజయుడు, నూకల సుబ్బసత్యనారాయణ, శ్రీనివాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# యుద్ధమేఘాలు.. మాక్ డ్రిల్

**: కొండా రెడ్డి బురుజు దగ్గర మాక్ డ్రిల్ నిర్వహణ..**




**కర్నూలు , మే 7, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టారు. బుధవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సూచనల మేరకు 4 గంటలకు కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను అధికారులు నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ద్వారా జారీ చేసిన ఎస్ ఓ పీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ చేసే ముందు ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ముందుగా వారికి సమాచారం అందించారు. ముందుగా కొండారెడ్డి బురుజు పరిసరాలు అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు వివరించి సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రదేశంలోకి వెళ్లే విధంగా సూచనలు ఇచ్చి చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రక్క దేశంతో ఉన్న ఉద్రిక్తల నేపథ్యంలో అత్యవసర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ప్రాణాలను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రభుత్వం ఆదేశాలు పాటించవలసిందిగా సూచించారు. ఈ పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలను డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనుపమ ,అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి పాల్గొని పలు సూచనలు చేశారు. కర్నూలు పట్టణ 1,2 సిఐ లు రామయ్య నాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు మరియు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ మాక్ డ్రిల్ నందు కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , ఇంచార్జ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బాలరాజు (నంద్యాల ), డి పి ఎం అనుపమ, ఏపీ ఎస్ డి ఆర్ ఫ్ డీఎస్పీ సుధాకర్ రెడ్డి వారి సిబ్బంది, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కర్నూలు అర్బన్ తాసిల్దార్ వెంకటలక్ష్మి , కర్నూలు పట్టణ 1, 2 సిఐ లు రామానాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్, ఎన్సిసి క్యాడెట్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది , సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.



# సీనియర్ నేత పాలకొండరాయుడుకు నివాళులర్పించిన మంత్రి బిసి.జనార్ధనరెడ్డి

**నంద్యాల, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి**

రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఏ సుగవాసిపాలకొండరాయుడు భౌతిక కాయానికి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్రరోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి బుధవారం నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాస్, మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డితో కలిసి పాలకొండరాయుడు కుటుంబసభ్యులను మంత్రి బిసి పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కడప జిల్లాలో పాలకొండరాయడు గొప్ప నాయకుడని మంత్రి బిసి.జనార్ధనరెడ్డి కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి, ప్రజలందరికీ తీరనిలోటన్నారు. ఎంపిగా, ఎంఎల్‌ఏగా నాలుగు దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉన్న ఆయన జీవితం ఇండిపెండెంట్‌గా జనతాపార్టీ నుంచి ప్రారంభమైందన్నారు. ప్రజలకోసమే రాజకీయజీవితం ప్రారంభించిన గొప్పనాయకుడు పాలకొండరాయుడని ప్రశంసించారు. ఆయన మరణం బాధాకరమన్నారు. రాష్ట్రముఖ్యమ ంత్రి నారాచంద్రబాబునాయుడు తరపున వారికి సంతాపం తెలిపి వారి కుటుంబసభ్యులను పరామర్శించామనా ్నరు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని చంద్రబాబు, ఐటిమంత్రి నారాలోకేష్‌లు భరోసా ఇచ్చారని మంత్రి బిసి.జనార్దనరెడ్డి తెలిపారు.



# పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలి

**- ఆలూరు ఎంఎల్‌ఏ విరుపాక్షి**

**ఆలూరు రూరల్, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి**

విద్యుత్‌చార్జీల పెంపు విషయలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మాట తప్పారని ఆలూరు ఎంఎల్‌ఏ విరుపాక్షి విమర్శించారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్‌చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోనికి వచ్చాక మరోసారి చార్జీలు పెంచి సామాన్యప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందంతో పోలీస్తే రూ.2.11అదనం అన్నారు. ఈ లెక్కన ఏడాదికి రూ.440కోట్లు నష్టమన్నారు. అన్ని అంశాలు రాష్ట్రప్రజలు గమనిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో రూ.1100కోట్లు జగన్‌ఖాతాలోకి వెళ్లాయని టిడిపి నాయకులు ఆరోపించిన అంశాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారపక్షంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు. అమరావతిపై పెట్టే ఖర్చు రాష్ట్రానికి వెచ్చిస్తే రోడు ్లు బాగుపడతాయన్నారు. ధనపురం-హోళగుంద రహదారి అధ్వాన్నంగా ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వం రోడ్ల నిర్మాణం కోసం టెండర్లు వేస్తే అవి కూడ రద్దు అయ్యాయన్నారు. ప్రభుత ్వ వైఫల్యాలపై ప్రజల తరపున వైకాపా పోరాటానికి సిద్దంగా ఉంటుందన్నారు. తక్షణమే విద్యుత్‌చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మల్లికార్జున, వైకాపా నాయకులు అరికెరవెంకటేశ్వర్లు, భాస్కర్, వీరేశ్, నాగేంద్ర, ఎల్లప్ప, రాజశేఖర్, వరుణ్‌చ కురువదానాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# కొలతలు తక్కువ..మనుషులు ఎక్కువ..!

- ఫోటో ఒకటి బిల్లులు మాత్రం రెండు లేక మూడు.
- ఫోటో ఎంఎంఎస్ చేస్తే చాలు మేం బిల్లు చేస్తాం.
- ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులతో ఒప్పందమా..!?



**రాష్ట్రంలో వలసలను నివారించేందుకు ప్రభుత్వాలు ప్రజలకు ఉపాధి కల్పించాలననే ఉద్దేశంతో ఉపాధి పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఉపాధి హామీ పథకంలో మాత్రం అంతులేని అవినీతి జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి కొందరు మేటీలు ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రం దీపం ఉండంగానే ఇల్లు సరిదిద్దుకోవాలని వెనకటికి ఓ సామెత ఉండే అందుకు నిదర్శనం ఇప్పుడు ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మేటీలు నిదర్శనం అని చెప్పవచ్చు. కొన్నిగ్రామాల్లో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఒకే ఫోటోని రెండు లేక మూడు సార్లు ఫోటోలు తీసి బిల్లులు మంజూరు చేయించిన దాఖలాలు ఉన్నాయి. అధికారులు మాత్రం పనికి వెళ్లిన వ్యక్తి ఫోటోలు ఎంఎంఎస్ లో అప్లోడ్ చేస్తే తప్ప బిల్లులు మంజూరు కావని చెప్తున్నారు. కానీ ఫీల్డ్ లెవెల్ లో వెళ్తే మాత్రం అందుకు విరుద్ధంగా ఉపాధి బిల్లులు మంజూరు మంజూరు అవుతున్నాయని ఆరోపణ..**

**ఆదోని రూరల్ మే 6 ప్రభాతవార్త :**

ఒకే ఫోటోను రెండు లేక మూడుసార్లు ఫోటోలు తీసిన బిల్లులు మాత్రం మంజురవుతున్నాయి. ఇంత స్థాయిలో ఫోటోలు మార్చిన బిల్లులు మంజూరు అవుతున్నాయి అంటే ఉపాధి సిబ్బంది ఎంత మాత్రం చేతివాటం ఉందా..? లేదా అన్న సంగతి పక్కన పెడితే కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లకు బినామీ పేర్లతో వేసుకున్న డబ్బులలో పై స్థాయి అధికారులకు 50/50 ఇస్తూ పై స్థాయి అధికారులను వారి కనుసైగల్లో ఉంచుకొని బిల్లులు మంజూరు చేయించుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వర్క్ ఐడీకైతే కనీసం ఫోటో కూడా తీయకుండానే బిల్లులు మంజూరు చేశారు. మరో ఫీల్డ్ అసిస్టెంట్ అయితే ఆదివారం కూడా మాస్టర్ పేమెంట్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ స్థాయిలో బిల్లులు మంజూరు అవుతున్నాయి అంటే ఉపాదామి అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం అయిపోతుంది. ఏదైతేనేమి ఉన్నన్ని రోజులు ఉడిచేద్దాం అన్న రీతిలో కొందరు మెట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు అందిన కాడికి బినామీ పేర్లతో మాస్టర్లను వేసుకొని బిల్లులు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాన్ని దోచుకుంటున్నారు. అసలైన పనికి పోయిన ఉపాధి కూలీల నోట్లో మట్టి. బినామీ పేర్లతో దోచుకుంటూ అసలైన ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతున్నారు ప్రభుత్వ ఖజానాన్ని జేబులు నింపుకుంటు న్నారు ఏదైతేనేమి పై స్థాయి అధికారులు చొరవ తీసుకుంటేనే తప్ప ఈ అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడదని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**ఇకనుంచి ఫోటోలను పరిశీలిస్తాం : ఏపీవో కృష్ణమూర్తి**

ఎంఎంఎస్ అయిన తర్వాత పేమెంట్ చేసే సమయంలో ఫోటోలను పరిశీలించాలి. ఇప్పటివరకు పరిశీలించలేదు కానీ ఇకనుంచి ఫోటోలను పరిశీలించిన తర్వాతే బిల్లులు చేస్తామని ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎటువంటి చేతివాటం లేదని మేము ఫోటోలను పరిశీలించకపోవడం వల్లే ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయని అన్నారు ఏపీవో తెలిపారు

# అడుగంటిన అవుకు రిజర్వాయర్

**- రిజర్వాయర్‌లో పూర్తి నీటి నిల్వ సామార్థ్యం 4.148 టిఎంసిలు**

**- ప్రస్తుతం 1.409 టిఎంసిలే**

**అవుకు, మే 7, ప్రభాతవార్తః** అవుకు రిజర్వాయర్‌లో అడగంటిపోతున్న రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిల ్వ సామార్థ్యం 4.148 టిఎంసిలు. ప్రస్తుతం 1.409 టిఎంసిల నీరు ఎస్‌ఆర్‌బిసి కాల్వ నుంచి రిజర్వాయర్‌కు నీరురావడం నిలిచిపోయింది. మెట్టుపల్లె గ్రామపరిధిలో ఎస్‌ఆర్‌బిసి కాల్వ కింద సాగుచేసిన వరిపంట చేతికొచ్చిన తరుణంలో పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రిజర్వాయర్ 12ఏ బ్లాక్ సంగపట్నం కాల్వ ద్వారా 140 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీరు అందిస్తున్నారు. లోకల్ ఆయకట్టుకు 60 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది. మరోపక్క రిజర్వాయర్ కమ్యూనిటి ప్రాజెక్టు పథకం ద్వారా 50 గ్రామాలకు ప్రతిరోజు 40 లక్షల లీటర్ల సాగునీటి సరఫరా చేస్తున్నారు. అలాగే కొలిమిగుండ్ల సమీపంలో నిర్మించిన రాంకో సిమెంట్ ఫ్యాక్టరీకి రిజర్వాయర్ నుంచి ప్రతిరోజు 25 లక్షల లీటర్ల నీటిని తరలిస్తున్నారు. రిజర్వాయర్‌లో మరింతస్థాయిలో నీరు అడుగంటక ముందే గోరుకల్లు నుంచి నీటిని విడుదల చేసి కనీసం 2 టిఎంసిలు నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



# మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఫిఎఫ్ చెల్లించాలి

**: అప్కాస్‌లో యదావిదిగా కొనసాగించాలి**
**: సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్**

**ఆత్మకూరు,మే07,(ప్రభాతవార్త):** పట్టణాని శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆనారోగ్యాలపై నిత్యం కార్మికులుగా పనిచేస్తూ తమ ఆరోగ్య జాగ్రత్తలు పట్టించుకోకుండా ప్రజల ప్రాణాల కోసం విధి నిర్వహణలో ఉంటూ చెత్త డ్రైనేజి కాల్వలు, దుమ్ముదూళిలో పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ డబ్బులు చెలి ంచి అప్కాస్‌లో యదావిదిగా కొనసాగించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణదీర్, మున్సిపల్ వర్కర్స్ పేడరేషన్ నాయకులు నాగన్న, పెద్ద నాగరాజులు అన్నారు. బుదవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబుకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ కార్మికవర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరని పర్మినెంట్ చేయాలన్నారు. అప్కాస్ రద్దు చేసి ప్రవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించాలన్నారు. మున్సిపల్ పారిశుద్ద్యం, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. గత 17రోజుల సమ్మె కాలపు ఒప్పందాలపై రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్స్ గ్రేషియా రూ.5 నుండి రూ.7లక్షల పెంపు, దహాన సంస్కరణలకు పెంపు చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై మే 20, 21, 22తేదిలలో సమ్మె చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు జయన్న, చిన్న నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతు రైతు మృతి

**తుగ్గలి,మే 7,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని గిరిగేట్ల గ్రామానికి చెందిన టి.భూషన్న రైతు అప్పులబాధలు తాళలేక ఇటీవలే పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడడ్డాడు మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు బుధవారం మృతి చెందాడు. మృతుడు భూషన్న తనకు ఉన్న రెండు ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. పంటల దిగుబడి అంతంత మాత్రమే ఉన్న ఇద్దరు కుమార్తెలకు విఇవాహాలు చేయడం, అనారోగ్యంతో భార్య మృతి చెందడంతో అప్పులు ఎలా తీర్చాలనే మనోవేధనతో ఆత్మహత్యకు పాల్పడడ్డాడు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు



## వెల్దుర్తిలో భారతసైనికుల వీరపోరాటానికి యువత జేజేలు

**వెల్దుర్తి,మే7,(ప్రభాతవార్త :** వెల్దుర్తిలో భారతసైనికులు ఉగ్రస్థావరాలపై దాడులు చేసి పోరాడి ఉగ్రవాదులను తుదముట్టించడంపై మండలంలోని గ్రామాల్లో ప్రజలు,యువత భారత ఆర్మీ సైనికులకు జేజేలు పలికారు.ఈ సందర్బంగా హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ కార్యాలయంలో బుధవారం సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఖాదర్‌బాషతో కలిసి ఓం సంస్థ సొసైటీ సభ్యులు భరతమాత చిత్రపటంతో భారత సైనికులకు మద్దతుగా జయహో ఆర్మీ అంటూ నినాదాలు చేశారు.కులమతాలకు అతీతంగా భారత సైనికులు ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉగ్రవాదులను ఏరివేయాలని ఆ భగవంతున్ని వేడుకున్నామన్నారు. భవిష్యత్‌లో సామాన్యులపై ఏ ఉగ్రవాది దాడికి దిగడం,హతమార్చాలంటే భయం పుట్టేలా ఆర్మీసైనికులు విజృంభించాలన్నారు.



## ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు

**– పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు చేసిన ఆర్యవైశ్యులు**



**ఆదోనిలీగల్, మే07, (ప్రభాతవార్త;** వాసవీమాత జయంతి సందర్భంగా బుధవారం స్థానిక నగరేశ్వరస్వామి ఆలయంలో వెలిసినశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీమాతాకు ప్రత్యేక పూజలు, బంగారు ఆభరణాలు, పూల అలంకరణ చేశారు. ఉదయం పల్లకి ఉత్సవం, 108 మంది మహిళలకు కలశాలను పురవీధుల్లో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి వారిచే కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో డోలు సన్నాయిల మధ్య వాసవీ అమ్మవారి శోభాయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వి.ప్రకాష్, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ కొత్ర వేణుగోపాల్, ట్రెజరర్ జి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ టి.జి.రాంప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

## మారెళ్ళ గ్రామంలో నీటి సమస్యతో గ్రామస్తుల భాధలు


**–పట్టించుకోని పాలకులు, అధికారులు –5 రోజులుగా గ్రామంలో నీళ్ళు నిల్**



**తుగ్గలి,మే 7,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో గత అయిదు రోజులుగా నీళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని అయిన అధికారులు కానిఇ పాలకులు కాని పట్టించకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత అయిదు రోజులుగా నీటి కోసం పడుతున్న ఇబ్బందులను గ్రామ పంచాయితీ కార్యదర్శి మనోహార్‌కు, గ్రామ సర్పంచ్ సలహాదారుడైన ఎర్రం సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొని పోయిన వారు పట్టించుకోక నిర్లక్ష్యం వహీస్తున్నారని, సర్పంచ్ దగ్గరకు వెళ్ళండి అంటూ చెప్పడంపై గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తు ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు స్పంధించి నీటి సమస్యను పరిష్కారించాలని లేని పక్షంలో ఆంధోళనలు చేపడుతామని గ్రామస్తులు హెచ్చరించారు.

## పూజారి ఇంటిలో అగ్నిప్రమాదంపై స్పందించిన ఆర్యవైశ్యులు

**రూ.1,25,000 ఆర్థికసాయం**



**రుద్రవరం, మే 7, (ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరానికి చెందిన వాసవీకన్యకాపరమేశ్వరి దేవస్థానం పూజారి విజయభాస్కరశర్మ ఇంటిలో శుక్రవారం రాత్రి సంభవించిన అగి న్నప్రమాదంలో భారీగా నష్టం వాటిల్లింది. ఈ మేరకు బుధవారం ఆర్యవైశ్యసంఘం వారు, గ్రామ ఆర్యవైశ్యులు సంఘీభావంగా స్పందిస్తూ ఆయనకు రూ.1,25,000 ఆర్థికసాయాన్ని అందజేశారు. విజయభాస్కరశర్మ కుటుంబం గత కొన్నేళ్లుగా దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రమాదవిషయం తెలిసిన వెంటనే ఆర్యవైశ్యులు ఐకమత్యంగా ముందుకు వచ్చి తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. బుధవారం అమ్మవారి జయంతిని పురస్కరించుకుని ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సంఘపెద్దలు మాట్లాడుతూ ఆపదలో మానవత్వం ముందుండాలని, పూజారిసేవలకు ఇది చిన్న కృతజ్ఞత అని ఎప్పటికి వెన్నంటి నిలుస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్యులు, పెద్దసంఖ్యలో హాజరై మానవత్వాన్ని చాటిచెప్పారు. పూజారి కుటుంబం ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్మికులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**బనగానపల్లె, మే 7, (ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా న్యాయసేవా సంస్థ అదేశాల మేరకు మే డే వారోత ్సవాల్లో భాగంగా బనగానపల్లె పట్టణంలోని స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద పిడిఎస్ రైస్ గోడౌన్ వద్ద హామాలీలకు కార్మిక చట్టాలు, వారి భద్రత, కనీస వేతనం, వ్యక్తిగత ప్రమాదభీమా గురించి మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర ్బంగా సీనియర్ న్యాయవాది సిఎండి అజాం వుశేన్ కార్మిక చట్టాలను దినోత ్సవం విశిష్ట గురించి వివరించడం జరిగింది. అలాగే ప్యానల్ న్యాయవాది ఎస్ఎండి అల్లా వుద్దీన్, ముజహిర్ వుశేన్‌లు మాట్లాడుతూ కార్మికులు లేబర్ కార్డును రూ.50లు చెల్లించి సభ్యత్వం పొందాలని నెలకు ఒకరూపాయతో సంవత ్సరానికి రూ.12 చెల్ ్లంచి ప్రతి ఐదు సంవత ్సరాలకు రెన్యువల్ చేసుకోవాలని వారు సూచించారు. అలాగే ప్రధాన మ ంత్రి శ్రమయోగి మాన్‌ధాన్ వృద్దాప్య ఫించన్ పథకంలో 18 సంవత ్సరాల నుండి 40 సంవత ్సరాల వయసు గల వారు అర్హులని వారన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు కె నరసింహారెడ్డి, ఎస్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కల పెంపకం లాభదాయం

**– ఎంపీడీఓ వరలక్ష్మి**



**హాలహర్వి, మే07, (ప్రభాతవార్త;** మొక్కలను పెంచడం వల్ల రైతులకు ఎంతో లాభదాయకమని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో ఆమె పర్యటించారు. ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాధి పనుల నిర్వహణపై ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉపాధి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు, కొబ్బరితోట మొక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్న సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చక్రవర్తి, ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు మంజునాథ్, సర్పంచ్ మల్లికార్జునే, అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**– సచివాలయం పరిశీలన :** మండలంలోని నిట్రవట్టి గ్రామంలోని సచివాలయాన్ని ఎంపీడీఓ వరలక్ష్మి పరిశీలించారు. సచివాలయంలో ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశరు. సచివాలయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రీ-సర్వే పనులను పరిశీలించిన తహాశిల్దార్



**మంత్రాలయం,మే 7,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే పనులను మండల తహాశిల్దార్ సల్కాపుర ం రవి బుధవారం పరిశీలించారు.రైతుల పొలాల వద్దకువెళ్ళి సర్వే పనులను తనిఖీ చేశారు.గ్రామంలోని రైతుల వివరాలు,ఎన్ని ఎకరముల పొలంవుంది తదితర వివరాలను మండల సర్వేయర్ అశోక్‌తో తెలుసుకున్నారు.ఈ రీ-సర్వే పనులను పగడ్బందీగా చేయాలని గ్రామ సర్వేయర్లను ఆదేశించారు.రీ-సర్వేచేసే సమయంలో రైతులను పొలాలవద్ద వుంచుకొని రీ-సర్వే చేయాలని కోరారు.వీరివెంట విఆర్ఓ ఆనందు,గ్రామ సర్వేయర్ తిమ్మేష్ తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా - డ్రైవర్ మృతి

**బేతంచెర్ల, మే 7, (ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గూటుపల్లె-ఉశేనాపురం గ్రామాల మధ్య బుధవారం అదుపుతప్పి ఆటో బోల్తాపడ్డ సంఘటనలో చాకలి చంద్రుడు (45) అనే వ్యక్తి మృతిచెందాడు. వివరాల మేరకు గూటుపల్లెకు చెందిన చాకలి చంద్రుడు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇందులో భాగంగా గూటుపల్లె నుండి ఉశేనాపురానికి సెంట్రింగ్‌కు వినియోగించే సార్వకట్టెలను ఆటోలో తీసుకెళ్లి దించాడు. తిరుగు ప్రయాణంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య లక్ష్మీదేవి, ఒక కూతురు ఉన్నారు.

## ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి జయంతి వేడుకలు

**నందికొట్కూరు,మే 7,(ప్రభాతవార్త):**

పట్టణంలో వెలసిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అయిదు గంటలకు నగరేశ్వరస్వామి గుడి దగ్గర నుండి 102 మంది కలశాలతో నీటిని తెచ్చి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. 10 నుంచి 1.30 వరకు వాసవి వ్రతం నిర్వహించి మహా మంగళహారతి తీర్థప్ర సాదాలు స్వీకరించారు. అనంతరం అమ్మ వారి గుడికి దాతలచే తయారు చేయించిన వెండివాకిలిని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శోభారాణి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ సత్యనారాయణ, భీమిశెట్టి జయరాం, దిఇండుకుర్తి నాగేశ్వరరావు, గ్రంధి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పూడూరు గ్రామానికి ఆర్టిసి బస్సు సర్వీసు..!

**: బిజెపి పార్టీ నాయకులకృషి.. పూడూరు పడిదంపాడు గ్రామాల రహదారికి మహర్దశ**





**కర్నూలు , మే 7, (ప్రభాతవార్త :**

కర్నూలు రూరల్ మండలం పూడూరు గ్రామంలో ఈరోజు మొట్టమొదటిసారిగా ఆర్టీసీ బస్సు సర్వీస్ మొదలైనది. గత రెండు దశాబ్దాలుగా రోడ్డు సరిగా లేక పూడూరు గ్రామ ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కోవడం జరిగింది. అయితే గత మూడు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులకు అనేక అభ్యర్థనలు, విన్నపాలు చేయడం జరిగింది ఐనప్పటికీ అధికారులు స్పందించక పోవడంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పూడూరు పడుదంపాడు గ్రామ ప్రజల సహకారంతో "మహాధర్నా" చేపట్టి జాతీయ రహదారిని వెంకాయ పల్లి దగ్గరమూడు గంటలపాటు దిగబందించి ఎలాంటి రాకపోకలు లేకుండా చేసి అధికారులను అప్రమత్తం చేసి తద్వారా గ్రామ ప్రజల యొక్క అభిఇష్టాన్ని తెలియజేయడం జరిగింది, తర్వాత దాదాపు 500 మందితో మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింద. ఆ కారణంగా ప్రభుత్వం స్పందించి వెంకాయ పల్లి నుండి పూడూరుకు రోడ్డు వేయడం ద్వారా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేసి బీజేపీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు మరింత ఆనందంతో రథ పూజ చేసి వారి కృతజ్ఞతలు చాటుకోవడంజరిగింద. మీసాల ప్రేమ్ కుమార్ మొదటి బస్సు టికెట్ కొని గ్రామమహిలకు బహుకరించడం జరిగినది కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి మీసాల ప్రేమ్ కుమార్ గ్రామ నాయకులు రవికుమార్ ప్రసాద్ వెంకటేష్ గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు శివ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటింది

**– మాజీ సైనికుడు బివిఎన్ రాజు**

**గడివేముల, మే07, (ప్రభాతవార్త;** భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిందని మాజీ సైనికుడు బివిఎన్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ గత నెల 22వ తేదీన జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి సమాధానంగా న దేశ భద్రత బలగాలు మంగళవారం రోజున చేసిన ఆపరేషన్ సింధూర్ మన దేశ శక్తి సామర్థ్యాలను, మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిందని చెప్పారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు భారత సైన్యానికి మద్దతుగా దేశం మొత్తం అండగా నిలుస్తున్నందుకు ఒక మాజీ సైనికుడిగా తాను గర్విస్తున్నానని చెప్పారు. దేశనికి అవసరం అనుకుంటే రిటైర్‌మెంట్ అయినా కూడా దేశ సేవ చేయడానికి మేము ఎప్పుడూ సిద్ధంగానే ఉంటామని ఆయన చెప్పారు.



## గోనెగండ్లలో ఘనంగా వీరబ్రహేంద్రస్వామి ఆరాధనోత్సవం

**గోనెగండ్ల,మే,7,(ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం వీరబ్రహేంంద్రస్వామి 332 వ ఆరాధనోత్సవం ఘనంగా భక్తులు నిర్వహించారు. పంచామృతాభిషేకం, కుంమఅర్చన,మహమంగళహరతి పూజలు నిర్వహించారు.అనంతరం గోవిందమాంభ సమేత వీరబ్రహేం ద్ర స్వామి కళ్యాణోత్సం నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మనులు,భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ లెబోర్స్‌డే సంధర్భంగా అవగాహన సదస్సు




**నందికొట్కూరు,మే 7,(ప్రబాతవార్త):** ఆంద్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఏ.శోభారాణి పోలీసు డిపార్ట్‌మెంట్ మరియు కార్మికశాఖ డిపార్ట్‌మెంట్ వారితో అవగామాన సదస్సు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యమ్రంలో అసంఘిటిత కార్మికుల హాక్కులు మరియు చట్టాలు సామాజిక భధ్రత 2008, కనీస వేతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.

## చిన్నకంబలూరు ఘనంగా విఖ్యాతరెడ్డి జన్మదిన వేడుకలు



**రుద్రవరం, మే 7, (ప్రభాతవార్త :** మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు జంగాపెద్దపుల్లారెడ్డి ఆధ్వర్యంలో జంగావెంకటేశ్వరరెడ్డి టిడిపియువనేత భూమాజగత్‌విఖ్యాతరెడ్డి జన్మదిన వేడుకలను భూమా అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేసి అంగరంగవైభవంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగారాజశేఖరరెడ్డి, జంగాభాస్కరరెడ్డి, జంగాసుదర్శనరెడ్డి, దుత్తలశివారెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా భూమాజగత్‌విఖ్యాతరెడ్డి జన్మదిన వేడుకలు

**రుద్రవరం, మే 7, (ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని అమ్మవారిశాల సమీపంలో బుధవారం ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత, మాజీ ఎంపి భూమానాగిరెడ్డి తనయుడు భూమాజగత్‌విఖ్యాతరెడ్డి 26వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువనేత పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజల మధ్య కేక్ కట్‌చేసి సంబరంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఎల్‌వి.రంగనాయకులుశెట్టి, టిడిపి సీనియర్ నాయకులు పోలాగురుమూర్తి, అల్లాడిచంద్రశేఖర్‌యాదవ్, బీరవోలు లక్ష్మీకాంత్‌యాదవ్, నంద్యాల జిల్లా ఎస్‌సిసెల్ ప్రధానకార్యదర్శి కొమ్మలపాటిరాజారావు, పేరూరురామనాథరెడ్డి, తువ్వపల్లె యువరాజ్‌గౌడ్, బోయబాలు,ఈడిగవెంకటసుబ్బయ్య, తదితర టిడిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# రాజీలేని పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు




**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్త:** అత్యంత చిన్నవయసులోనే బ్రిటీష్ నిరంకుశ పాలనను ఎదిరిస్తు రాజీలేని పోరాట యోధుడిగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయారని రామశేషయ్య పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి వార్షిక కార్యక్రమాల ముగింపు సందర భ్గా అల్లూరి శత వర్ధంతి నిర్వాహణ కమిటీ అధ్యక్షులు రామశేషయ్య మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజల్లో స్వాతంత్రోద్యమ కాంక్షను రగిలించి వారిని ఉద్యమబాటలో నడిపించినటువంటి రాజీలేని పోరాటయోధుడు అటువంటి మహానీయుల యొక్క చరిత్రను భావితరాల వారికి తెలియజేయాలన్నారు. అప్పుడే వారు మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. దేశభక్తి అంటే దేశాన్ని దేశ ప్రజలను కుల మతాలకు అతీతంగా ప్రేమించడం పాలకుల తప్పుడు విధానాలను ప్రశ్నించడం భారతరాజ్యాంగ విలువలను గౌరవించడమేనని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు ఓంకార్ మాట్లాడుతూ నేటి విద్య వ్యవస్త ఇటువంటి గొప్ప వ్యక్తుల గురించి చెప్పడం లేదని కేవలం ర్యాంకులు, మార్కులు, ఉద్యోగాలు సంపాదించడం, డబ్బులు సంపాదించడం వంటి వాటిని పిల్లలకు బోధిస్తున్నారని దీనితో వారికి ఒక ఆదర్శం అంటూ లేకపోవడంతో పేడదారి పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కమిటీ నాయకులు డి రాఘవేంద్ర మాట్లాడుతూ అల్లూరి కోరుకున్న దోపడీ, పీడనలు లేని సమాజం ఇంకా రాలేదని సమానత్వం సాధించబడలేదని ఆదివాసిల వెనకబాటుతనం తొలగిపోలేదని అందరికి విద్య, వైద్యం ఉపాధి అవకాశాలు లేవని ఇలా ఎందుకు ఉందనేది విద్యార్థులు, యువతీ యువకులు తప్పక తెలుసుకోవాలన్నారు. అల్లూరి ప్రదరి ్శంచి ధైర్యసాహసాలను, పోరాటస్ఫూర్తిని అలవర్చుకొని ఆయన రగిలించిన చైతన్యదీప్తిని నిత్యం వెలుగొందేలా కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిండికేట్ బ్యాంకు సీఈఓ ప్రభాకర్, రిటైర్డు అధ్యాపకులు జెవివి కృష్ణయ్య, ఖాదర్, శక్రప్ప, మల్లేష్, శ్రీమన్నారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతలు దేవరోత్సవాలు



**నందవరం, మే 7, ప్రభాతవార్త:** మండల పరిదిలోని నాగలదిన్నె కనకవీడు గ్రామాల్లో పెద్దమ్మ తల్లి, చిన్నమ్మ తల్లి మారెమ్మ అవ్వ దేవరోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మంగళవారం విశేష పూజలు నిర్వహించి అర్థరాత్రి సమయంలో అమ్మవార్లకు మహిషమును సమర్పించారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు బోనాలు, కాయకర్పూరాలు సమర్పించారు. తల్లికి మేకపోతులు, పొట్టేళ్లు ఊరేగింపుగా తీసుకెళ్లి బలి ఇచ్చారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆగ్రామంలో సుమారు 50 సంవత్సరాల క్రితం ఇలాంటి దేవర ఉత్సవాలు చేశామని అప్పటి నుండి ఇప్పటి వరకు ఇలాంటి ఉత్సవాలు ఎన్నడు చేయలేదనా న్నరు. గ్రామంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొల్పిందన్నారు. ఈదేవర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, రూరల్ ఎస్ ఐ మదుసూదన్‌రావు, నందవరం ఎస్ఐ ఎం కేశవ తదితర పోలీసు అధికారులు భారీ బందోబస్తు నిర్వహిచారు.

# తిమ్మనాయుని పేట గ్రామంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీదేవి 14వ వార్షికోత్సవ వేడుకలు

**కొలిమిగుండ్ల, మే 7, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేట గ్రామంలో శ్రీవాసవీకన్యకాపరమేశ్వరిదేవి దేవస్థానంలో బుధవారం ఆర్యవైశ్య కులదేవత శ్రీవాసవీ మాత 14వ జయంతి ఉత్సవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, కలశాలతో అభిషేకాలు పంచామృతాభిషేకం, పాలాభిషేకం పూలంగిసేవ కార్య క్రమాలు ఆర్యవైశ్య సంఘం పెద్దల సమక్షంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూలిపోయిన ట్యాంకును పరిశీలించిన అధికారులు

**మంత్రాలయం, మే 7, ప్రభాతవార్త:**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో కూలిపోయిన ఓహెచ్ఆర్ ట్యాంకును ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటరాముడు బుధవారం పరిశీలించారు. స్థానిక రాఘవేంద్రనగర్‌లో నిర్మించిన ట్యాంకు ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేశారు. 2017లో నిర్మించిన ఈ ట్యాంకు కూలిపోవడానికి నాణ్యతాలోపమే కారణంగా ప్రజలు భావిస్తున్నారు. అయితే అధికారులు మాత్రంచాలా రోజులుగా ఈ ట్యాంకులో నీటిని నింపలేదని ఒక్కసారిగా ఎక్కువ నీటిని నింపడంతోనే ఈ ట్యాంకు కూలిపోయినట్లు అధికారులుతెలిపారు. ఏదిఏమైనా నూతన ట్యాంకు కూలిపోవడం చాలా దారుణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకు నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. వీరివెంట ఇంఛార్జ్ ఈఈ ఇస్రత్‌భాష, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కవిత తదితరులు ఉన్నారు.

# మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు

**అవుకు, మే 7, ప్రభాతవార్త:** అవుకు శ్రీభూలక్ష్మీచెన్నకేశవస్వామి తిరునాల మహోత్సవం సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో 16-05-2025న నిర్వహించే జాతీయస్థాయి సీనియర్ వృషభరాజముల బండలాగు పోటీలను నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు మరియు రైతుసంఘం వారు తెలిపారు. ఈపోటీలను అవుకులోని జడ్పీహెచ్ పాఠశాల మైదానంలో నిర్వహించే పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈబండలాగుడు పోటీల్లో గెలుపొందిన వృషభాలకు బహుమతులు అందజేస్తారు. మొదటి బహుమతి లక్షరూపాయలు, రెండవ బహుమతి రూ.80 వేలు, మూడవ బహుమతి రూ.60 వేలు, నాల్గవ బహుమతి రూ.40 వేలు, ఐదవ బహుమతి రూ.20 వేలు, అరవ బహుమతి రూ.10 వేలు గెలుపొందిన వృషభాలకు ఈబహుమతులు అందజేయడం జరుగుతుంది.

# కన్నుల పండువగా శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

**- వాసవీ మాతకు విశేష పూజలు**

**- అమ్మవారి జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య సోదర, సోదర సోదరీమణులు**

**గడివేముల, మే07, ప్రభాతవార్త;** గడివేములలోని వసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో విశ్వావసు నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి బుధవారంనాడు ఆర్యవైశ్యుల కులదైవం, విశ్వజనని లోకమాత శ్రీమత్‌వాసవీ





కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. లయ అర్చకులు వసంతలక్ష్మి ఉదయం అమ్మఆరి మూలవిరాట్‌కు అభిషేకం, పట్టు వస్త్రాలు, నగలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వాసవీ మాతకు పంచామృతాభిషేకం, హోమం కార్యక్రమం నిర్వహించి, మహామంగళహారతి ఇచ్చారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదనగుప్తా, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతీ, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

# జొన్న రైతులకు ఇబ్బందిపెడుతున్న సివిల్‌సప్లయి అధికారులు

**నంద్యాల, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల నియోజకవర్గంలో జొన్న రైతులకు ట్రక్ సీట్స్ ఇవ్వకుండ సివిల్ సప్లయి అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసింది. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. హమాలీలను తక్కువగా పెట్టి కొన్ని రోజులు ఇబ్బందులకు గురిచేశారు. ఒక్కొ రైతు ట్రాక్టరుకు మూడురోజుల బాడుగలు చెల్లించవలసి రావడంతో ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మరో వైపు ప్రభుత్వం టన్నుకు రూ.100 ఇవ్వాలని చెప్పినా సంబంధిత కాంట్రాక్టరు డబ్బులు ఇవ్వకుండ అందుబాటులో ఉండకుండ రైతుల సొమ్ము దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే రైతులు గోడౌన్‌లో దించిన జొన్నలవాహనాలకు ట్రక్‌సీట్స్ ఇవ్వకుండ ఇబ్బందులు పెడుతున్నారు. ట్రక్ సీట్స్ ఇవ్వాలని సంబంధిత అధికారులను రైతులు ప్రశ్నిస్తే పుస్తకాలు లేవని సమాధానం చెప్పడం విశేషం. జొన్న రైతుల కష్టాలు అన్నీ ఇన్ని కావు. సంబంధిత అధికారులు జొన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. గత 15రోజులుగా జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినా అధికారులు, సిబ్బంది దోపిడీపై ప్రచారసాధనాల్లో వార్తలు వస్తున్నా రాజకీయనాయకులు, అధికారులు అటువైపు చూడకపోవడం గమనార్హం.

# వైభవంగా నవగ్రహాల ప్రతిష్ట మహోత్సవం



**పాములపాడు (రూరల్), మే 7, ప్రభాతవార్త:**

పాములపాడు మండలం కృష్ణారావు పేట గ్రామంలో బుధవారం వైభవంగా నవగ్రహాల ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పురోహితులు పవనయ్య ఆచారి గ్రామప్రజలతో హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీభ్రమరాంభ మల్లిఖార్జునస్వామి కళ్యాణమండపాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 41వ ఆరాధన మహోత్సవ వేడుకలు



**ఎమ్మిగనూరు రూరల్ మే 7 ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవ వేడుకలు ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక మంత్రాలయం రోడ్ సద్గురువులు శ్రీ రామక్రిష్టస్వాముల వారిచే 41వ సంవత్సరం స్థాపించబడిన సర్వమానవ సేవాశ్రమములో వెలసిన మహాయోగీశ్వరుడు. కాలజ్ఞాని. సంఘ సంస్కర్త వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీ రామకృష్ణ స్వామి చేతుల మీదుగా ఉదయం రుద్రాభిషేకం, పంచామృతభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి, తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు. స్వామివారుచెప్పిన ప్రతిమాట నేటికి నిజమోతు అచంచల భక్తి విశ్వాసములతో కొలచినవారి కొంగుబంగారమై కోరిన కోర్కెలు నెరవేర్చే నిజ సద్గురువు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు అని ఆయన అన్నారు. విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గువ్వలదొడ్డి శ్రీనివాసులు ఆచారి, దైవందిన్నె సూర్యనారాయణ అచారి, దైవందిన్నె క్రిష్ణయ్య అచారి, 52 బసాపురం ఉరుకుంద అచారి, వీరమోహన అచారి, హరి అచారి, శ్రీనివాసుల ఆచారి పై తెలిపిన వారందరూ భక్తులకు అన్నదానప్రసాద కార్యక్రమము నిర్వహించారు. ఈరోజు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు నిజసమాధిలోకి వేంచేసినటువంటి రోజును ఆరాధన మహోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. డీజే రవి ఆచారి, మైకు రవి ఆచారి, డా, బ్యాతోళి నరసింహాచారి, మాచాపురం రామేశ్వర్ రెడ్డి, రాళ్ళ బ్రహ్మయ్య ఆచారి, టీచర్ నాగరాజు ఆచారి, పద్మనాభ ఆచారి, విశ్వబ్రాహ్మణ కులభాందవులు, పాల్గొన్నారు.

# విద్యుత్ రంగంలో సంస్కరణలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి.

**: సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు**




**ఎమ్మిగనూరు రూరల్ మే 7ప్రభాత వార్త :** విద్యుత్తు రంగంలో సంస్కరణలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి అంజి బాబు పేర్కొన్నారు. బుధవారం యు ఈ ఈ యు ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలను పురస్కరించుకొని సిఐటియు జెండా ఆవిష్కరణ 139వ మే డే విద్యుత్తు డి ఈ కార్యాలయం ముందు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు రమేష్ అధ్యక్షతన సిఐటియు జెండా ఎండి అంజి బాబు ఆవిష్కరించారు ఈ సందర్భంగా భారత దేశంలో కీలక రంగమైన విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ టిడిపి వైసిపి బిజెపి పాలక పార్టీలు ఈ రంగాన్ని ముక్కలు ముక్కలుగా చేసి పెట్టుబడుదారులకు ఊడిగం చేయడానికి పనిచేస్తున్నారు లాభాల్లో ఉన్న ఈ రంగాన్ని ఆదానే కంపెనీతో ఒప్పందాలు చేసుకొని యూనిట్ రేట్లు విపరీతంగా పెంచి ప్రజలపై కోట్లాది రూపాయలు బారాలు మోపి వసూలు చేస్తున్నారని దీనివల్ల విద్యుత్తు రంగంలో అనేక లోటు పాట్లు ఉన్నప్పటికీ పాలక పార్టీలు పెట్టుబడిదారులతో కుమ్మక్క అవుతున్నారని అందువల్ల విద్యుత్తు రంగాన్ని ప్రజలు కార్మికులు కాపాడుకోవాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు ఈ మధ్యకాలంలో అమెరికాలో సఖి ఒప్పందంతో అవినీతి బండారం బయటపడిందని దీనివల్ల విద్యుత్తు రంగంలో స్మార్ట్ మీటర్లు కార్మికులు ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నదని తెలిపారు భవిష్యత్తులో సఖి ఒప్పందం వల్ల రెగ్యులర్ కార్మికులపై కాంట్రాక్టు కార్మికులపై పని ఒత్తిడి పెంచి రోజుకు 10:00 నుండి 12 గంటల వరకు పని వేళలు పెంచి ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు కేంద్ర ప్రభుత్వం కార్మికులు 1926 సంవత్సరంలో సాధించుకున్న చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ చట్టాలు

# ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు


**: ర్యాలీలో పాల్గొన్న ఆర్యవైశ్యులు**



**హోళగుంద మే 7ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుంద లోని వాసవి మాత జయంతి ఉత్సవాలను మండల కేంద్రమైనహోళగుంద తోపాటు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పెద్ద భావి నుంచి ఊరేగింపుగా వెళ్లి వాసవిదేవి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ గావించి ప్రత్యేక పూలతో విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలలో భాగంగా లలితాసహస్రనామావళి పఠించి, కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్ర పారాయణం చేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ఆర్యవైశ్యులు వాసవీ కన్యకా పరమేశ్వరి చిత్రపటాన్ని మరియు విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణ వాహనంలో ఉంచి గ్రామపుర వీధులకుండా భజనలతో, ఆటపాటలతో ఊరేగింపు గావించారు. అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అన్నదా నప్రసాదాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో రథోత్సవం నిర్వహించారు. జయంతి పూజలు వైభవంగా నిర్వహించి, పురవీధుల్లో శోభయాత్ర చేపడుతూ శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి ప్రత్యేకతను భక్తులకు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు సింగంశెట్టి కృష్ణమూర్తి, శివప్ప గోపాల్, సత్యం, పద్మనాభశెట్టి, జిటి ప్రకాష్ శెట్టి, ప్రసాద్ శెట్టి, సింగం సూదర్శన్ శెట్టి.నవీన్ కుమార్ శెట్టి, శ్రీమంత్ శెట్టి, శ్రీధర్శెట్టి, మరియు పలు గ్రామాల నుండి వచ్చిన ఆర్యవైశ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ ను కలిసిన సర్పంచులు

**చిప్పగిరి, మే, 07, ప్రభాతవార్త**



చిప్పగిరి నూతన ఎస్సైగా గత నాలుగు రోజుల కిందట బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ ఏపీ శ్రీనివాసులను చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, కుందన గుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం బుధవారం వేరువేరుగా కలిసి శాలువా పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు విలేకరులతో మాట్లాడుతూ, మర్యాదపూర్వకంగా నూతన ఎస్సైని కలిసినట్లు తెలిపారు. నాయకులు కొండ హేమాంజనేయులు, పురుషోత్తం, శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నట్లు తెలిపారు.

# వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు

**క్రిష్ణగిరి, మే7, ప్రభాతవార్త**



మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో బుధవారం రోజు వీరబ్రహ్మేంద్రస్వామి గారి 332 వ ఆరాదన ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. వేకువజామునే వీరబ్రహ్మేంద్రస్వాముల వారికి గోవిందమాంబకు పంచమృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంత రం వివిధరకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం భక్తుల దర్శనానికి అనుమతించారు. తమను, తమ గ్రామాన్ని చల్లగా చూడాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆరాధన ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చెక్కభజన, కోలాట వంటి కార్యక్రమాలు, ఆటల పోటీలు, బండలాగుడు పోటీ లు నిర్వహించారు. పాలపండ్ల బండలాగుడు పోటీల్లో బి.తాండ్రపాడు గ్రామానికి చెందిన ఆకెపోగు వరలక్ష్మి 5092 మీటర్లు లాగి మొదటిస్థానంలో నిలిచాయి. రెండవస్థానంలో పెద్దకొట్టాల బోరెడ్డి నారయణరెడ్డి, మిడుతూరు సాయివర్దన్ ఎద్దులు నిలిచాయి. మూడవ స్థానంలో పసుపుల గ్రామానికి చోందిన క్రిష్ణ, రాయలచెర్వు రామచంద్రారెడ్డి ఎద్దులు నిలిచాయి. నాలుగవస్థానంలో సంజాలమండలం కానాల గ్రామానికి చెందిన గుండం చెన్నారెడ్డి ఎద్దులు నిలిచాయి. అయిదవస్థానంలో యాపదిన్నె గ్రామం కట్టెల అరవిందు, చిన్నకానాల గ్రామం రోసిగొల్ల సుంకన్న ఎద్దులు నిలిచాయి. వీరికి రూ30వేలు, 20వేలు, 10వేలు, 5వేలు, 3వేల రూపాయల బహుమతులను దాతలు, ఉత్సవ కమిటీసభ్యులు అందజేశారు. ఈ ఉత్సవాల్లో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

# కన్యకాపరమేశ్వరీ దేవికి పట్టువస్త్రాలు



**కోవెలకుంట్ల, మే 7, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని వెలసిన కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి మాజీ మండలాద్యక్షులు బివి దంపతులు బివిప్రసాదరెడ్డి బవిప్రమీలమ్మలు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈనెల నాల్గువ తేది నుండి కాన్యకాపరమేశ్వరీ వజ్రోత్సవ వేడుకలు అర్యవైశ్య సంఘం ప్రసిడెంట్ పెండేకంటి సుబ్రమణ్యం, అర్యవైశ్య యువజన సంఘం అద్యక్షులు కర్నాటి అబిలాస్ సార్థ్యము అంగంగా వైభవముగా నిర్వహిస్తు అనునిత్యము రుద్రహోం జరుపుతున్నారు. అందులోబాగంగా బుదవారము కోవెలకుంట్ల హాట్రిక్ ఏకగ్రీవ యంయల్ఎ, స్పీఖరు, డిప్యుటి సియం పదవి చేపట్టిన కీశే బివిసుబ్బారెడ్డి మనుమడు అయినమాజీ మండలాద్యక్షులు బివిప్రసాదరెడ్డి, బివిప్రమీలమ్మలు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించుకున్నారు అంతకు మునుసు అర్యవైశ్య మహిళా మండలి సభ్యులు అర్యవైశ్యలు బివిదంపతులకు పూర్ణకుంబాబిషేకముతో స్వాగతము పలికారు. అనంతరము వారు కుటుంబ సమేతము అమ మ్మవారికి పూజలు చేసి పట్టువస్త్రాలు సమర్పించుకున్నారు. ఈకార ్యక్రమలో తాల్లపల్లె జగదీస్‌కుమారు, పులయ్య, అర్యవైశ్యులు పాల్గోన్నారు.

# ఎండలు మెండుగా ఉన్నాయి - జాగ్రత్తలు పాటించాలి

**పాములపాడు (రూరల్), మే 7, ప్రభాతవార్త:**



పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడిఓ చంద్రశేఖర్, ఏపీఓ అలివేలు మంగమ్మతో కలిసి పరిశీలించారు. మస్టర్ తనిఖీచేసి ఉపాధిశ్రామికులకు పలు సూచనలు చేశారు. ఉదయం 6 గంటలకే పనివద్దకు చేరుకొని కొలతల ప్రకారం పని ముగించుకొని చెట్లనీడలో ఉండాలని తెలిపారు. తలకు బట్టలు కట్టుకొని పనిచేయాలని, త్రాగునీరు వేడికాకుండా చల్లగా ఉండేవిధంగా నీడకు ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద్ పాల్గొన్నారు.

# కాలము బంగారం కన్నావిలువైనది

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే 7, ప్రభాతవార్త :** కాలము బంగారం కన్నా విలువైనదనీ గ్రంథాయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధివారం వేసవి పునశ్చరణ కార్యక్రమంలో బాగంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ పోయిన డబ్బును తిరిగి సంపాదించుకోవచ్చుననీ, అయితే పోయిన కాలము తిరిగి సంపాదించుకోలేమన్నారు. కావున సమయము వృదాచేయ కుండా విద్యార్థులు వేసవి తరగతులకు తప్పకుండ హాజరుకావాలన్నారు. "అరేభియన్ నైట్స్ అద్భుత కథలలోని అదృష్టం తెచ్చిన రాగినాణెం" అనే కథను విద్యార్థుల చేత చదివించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల గుర్తింపులో నిర్లక్ష్యం చేయరాదు



**కొత్తపల్లె, మే 7, ప్రభాతవార్త:** కౌలు రైతులను గుర్తించి కార్డులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేయరాదని తహశీల్దార్ ఉమారాణి వ్యవసాయ, రెవిన్యూ సిబ్బందికి సూచించారు. బుధవారం గ్రామ స్థాయి వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కౌలు కార్డు మంజూరుపై పలు సూచనలు ఇచ్చారు. కౌలు కార్డు అధారంగానే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. కాబట్టి నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, ఉపతహశీల్దార్ ఆరుణ, పెద్దన్నలు పాల్గొన్నారు.

# సంపద అంటే( వర్మికంపోస్టు) ఉపయోగాలపై రైతుల్లో అవగాహణ పెంచండి



**కోవెలకుంట్ల, మే 7, ప్రభాతవార్త :** చెత్త నుండి వచ్చిన సంపద (వర్మికంపోస్టు ) ప్రయోజనాలపై రైతులకు అవగాహణ పెంచాలని యంపిడిఓలు, వెంగన్న ,వరప్రసాదులు సూచించారు. చెత్త కేంద్రము వద్ద రెండ రోజు బుదవారము అవుకు, కొలిమిగుండ్ల మండలాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలకు సంపద సృష్టించడము ఎలా అనే అంశముపై శిక్ష కార్యక్రమం యంపిడిఓ వరప్రసాదు అద్యక్షతన నిర్వహించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ సంపద అంటే ఒక్కడ నుండో రావడము కాదు మనం హరిత రాయబారుల ద్వారా తెప్పించిన పొడి తడి చెత్తలను వర్మికంపోస్టులుగా తయారు చేసి దానికి రైతులకు వినియోగించి గ్రామ పంచాయితీలకు అదాయ వనరులు సమకూర్చుకోవాలని చెప్పారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**76 సెంటర్లలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు : జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.**



**కర్నూలు, మే 07, ప్రభాతవార్త :** మే12 వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మే12 వ తేది నుండి 20 వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మొదటి సంవత్సరం నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 15501 మంది జనరల్ విద్యార్థులు, 791 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం 16292 మంది విద్యార్థులు 52 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారని, 2 వ సంవత్సరానికి సంబంధించి 4437 మంది జనరల్ విద్యార్థులు, 595 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం రెండో సంవత్సరానికి 5032 అంది విద్యార్థులు 24 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారన్నారు, ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రశ్న పత్రాలను ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందని, ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాల వద్దకు ఎస్కార్ట్ తో తీసుకొని వెళ్లాలని, ఉదయం పరీక్షల నిర్వహణ అనంతరం ఎస్కార్ట్ తో పోస్ట్ ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి పోస్టల్ ద్వారా పంపించవలసి ఉంటుందన్నారు, సాయంకాలం నిర్వహించిన పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ల నందు భద్రపరిచి మరుసటి దినము ఆ పరీక్ష పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు ఎస్కార్ట్ తో తీసుకువెళ్లాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. డివిఈవో వారు ఆర్ఐవో వారి సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించుకునేలా చూడాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి, డివిఈఓ సురేష్ బాబు, జడ్పీ సీఈవో నాసరా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కల, ఏపీ ఎస్పీడీసీఎల్, లేబర్ డిపార్ట్మెంట్, ఏపీఎస్ ఆర్టీసీ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనిషి.. పే రెడ్డి రామకృష్ణారెడ్డి



**మిడుతూరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మంచి మనుషులకు భగవంతుడు ఎక్కువ రోజులు ఆయుష్ షు కల్పించరు. నిగర్వి, తన పని తాను చేసుకోపోయే మంచి మనిషి, అందరినోళ్ళలో నాలుకల ఉండే మంచి మనిషి రామకృష్ణారెడ్డి. ఆ భగవంతుడు కూడా అతన్ని ఎక్కువ రోజులు ఇక్కడ ఉండకుండా తన వద్దకు పిలిపించుకున్నాడు. వాహనంలో కుటుంబ సభ్యుల తో వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో పే రెడ్డి రామకృష్ణారెడ్డి, అతని కోడలు లలితమ్మలు మృతి చెందారు. రామకృష్ణారెడ్డి కుమారుడు మురళీమోహన్ రెడ్డి, భార్య, మనవరాలు ప్రాణాలతో బయటపడ్డారు, బెంగళూరు సమీపంలోని చిత్రదుర్గ పట్టణానికి వెళుతుండగా లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ వార్త తెలియగానే రోళ్లపాడు గ్రామం శోక సంద్రమైంది. గ్రామంలో ఏ శుభకార్యం జరిగిన ఆయన ఉండేవారు. పలువురు పే రెడ్డి రామకృష్ణారెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.



# నంద్యాలలో మరో ఆర్యవైశ్యుడిపై దాడి

**నంద్యాల, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి**

పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంగా ప్రముఖ ఆర్యవైశ్యుడు బంగారుఅంగడి సురేష్‌పై దాడి జరిగింది. షాపులో ఉండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దాడిచేసినట్లు బాధితుడు చెబుతున్నారు. దాడిలో గాయాలకు గురైన బాధితుడు సురేష్ నంద్యాల పట్టణ ఒకటవ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. మంగళవారం జరిగిన ఒక ఘటన కారణంగా దాడి జరిగిందని ప్రచారం కాగా బాధితుడు ఆ అంశాన్ని కొట్టిపారేస్తున్నారు. తనపై చోటుచేసుకున్న దాడి వెనుక కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులనున గుర్తిస్తానని బాధితుడు చెబుతున్నారు. అయితే దుకాణంలోనికి వచ్చిన వెంటనే దాడికి పాల్పడ్డారని బాధితుడు తెలియజేస్తున్నారు.

# కార్మికులు తమ హాక్కును చట్టం వినియోగించుకోవచ్చును




**పత్తికొండ,మే 7,ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కార్మిక దినోత్సవ వారోత్సవాలులో భాగంగా చివరి రోజు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్తానిక గ్రామ పంచాయితీలో ఈఓ నరసింహులు అధ్యక్షతన ఏర్పాటు అయిన సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి టి.జ్యోష్ణదేవి కార్మికుల హాక్కులు, చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంఘం అధ్యక్షుడు వై.మధుబాబు, లోక్ అదాలత్‌ప్యానల్ అడ్వకెట్ సూరజ్‌నబి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఠాధిపతికి తులాభారం నిర్వహించిన మాజీ ఎంఎల్‌సి

**– బియ్యం,కందిపప్పుతో తులాభారం నిర్వహణ**



**మంత్రాలయం,మే 7,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులకు కర్ణాటకలోని మండ్య మాజీ ఎంఎల్‌సి రామకృష్ణ బుధవార ం తులాభారం నిర్వహించారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పీఠాధిపతికి బియ్యం,కందిపప్పు ఇతర పదార్థాలతో ఈ తులాభారం నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. తరలివచ్చిన భక్తులను ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

# మరెమ్మ దేవర రథోత్సవంలో కృష్ణమ్మ



**ఆదోని రూరల్ మే 7 ప్రభాతవార్త**

పట్టణంలోని ఏం ఏం కాలనీలో వెలసిన శ్రీ మాతా పరమేశ్వర మరియు పర్వతాపురం లో వెలసిన మరెమ్మ దేవర రథోత్సవంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆది కృష్ణమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్ర వేణు మాజీ ఎంపీపీ మురళి మాజీ జడ్పిటిసి రామ్ భీం నాయుడు మాజీ కౌన్సిలర్ మారుతి బాబురావు ఎల్లప్ప సుంకన్న లక్ష్మన్న సవారియ లక్ష్మీనారాయణ భరత్ మాజీ కౌన్సిలర్ మారుతి తదితరులు పాల్గొన్నారు

# అపరేషన్ సింధూర్‌పై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ బస్తిపాటి



**కర్నూలు హాస్పిటల్, మే 7, ప్రభాతవార్తః** జమ్మూకాశ్మీర్‌లోని పహాల్గాం ఉగ్రదాడికి భారత్ అపరేషన్ సింధూర్ పేరుతో కౌంటర్ దాడిచేయడంపై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పాక్ పిఓకేలోని 9 ప్రాంతాల్లో భారత్ ఆర్మీ మెరుపుదాడులు చేయడంతో 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని అందులో కీలక ఉగ్రనేతలు హతమయ్యారన్నారు. పాక్‌పై భారత్ జరిపిన దాడి ప్రతి భారతీయుడు హర్షించదగ్గ విషయమని పహాల్గాం ఉగ్రవాదుల దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన 26 మంది ఆత్మలు అపరేషన్ సింధూర్‌తో శాంతించి ఉంటాయన్నారు. ఇక భారత్‌పై ఏవరు దాడిచేయాలన్న భయపడేలా యుద్ధం చేస్తున్న ప్రధాని మోఢీకి ప్రతిభారతీయుడు అండగా నిలవాలన్నారు.

# 100 శాతం ఉత్తీర్ణత సాధించిన సోషల్ వేల్ఫేర్ అఫీసర్లను స్టేట్ బేస్ట్ అవార్డ్సు



**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్తః** పదవతరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన రాష్ట్రంలోని ఐదు మంది అసిస్టెంట్ సోషల్ వేల్ఫేర్ అఫీసర్లకు స్టేట్ బేస్ట్ అవార్డ్సును మరియు వారికి సన్మానం చేయడం జరిగింది. అందులో కర్నూలు జిల్లా నుండి బి మద్దిలేటి అసిస్టెంట్ సోషల్ వేల్ఫేర్ అఫీసర్ కర్నూలు వారికి రాష్ట్ర ఉత్తమ పురస్కారంను సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయులు చేతుల మీదుగా బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు రాష్ట్ర ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది. అదేవిధంగా కర్నూలు ఎంఎస్‌డబ్ల్యుఓ పరిధిలో ఓర్వకల్లు ప్రభుత్వ బాలికల వసతి గృహం పదవతరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం సాధించినందుకు అక్కడి వసతి గృహ సంరక్షణ అధికారి కె ప్రమీలా రాణికి కూడ సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయులు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ హాస్టల్ వేల్ఫేర్ అఫీసర్ అవార్డును అందుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో సాంఘీక సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, అలాగే సాంఘీక సంక్షేమశాఖ కమిషనర్ శ్రీమతి లావణ్య, ఇతర అధికారులు పాల్గొని పురస్కారాలు అందించడం జరిగింది.

# మర్రి రమణ విషయం తెలుసుకొని మాట్లాడండి

**– వైసీపీ నాయకులు**



**బేతంచెర్ల, మే 7, ప్రభాతవార్తః** మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో అవకతవకలు చేశారని మాట్లాడడం తగదు మర్రి రమణ విషయం తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని వైసీపీ నాయకులు పుసులూరు మురళీ కృష్ణ, యాకోబు హితవు పలికారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ పిట్ల జాకీర్ హుశేన్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ 2018 నుండి ఎన్నో ఇబ్బందులపాలై మూతపడగా అప్పటి ఆర్థికమంత్రిగా ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతీసుకొని ఫ్యాక్టరీ పునఃప్రారంభం చేయడం జరిగిందన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఎన్‌సిఎల్‌పి క్రాప్ కింద ఫ్యాక్టరీ గుజిరికి విక్రయించి జీతాలు చెల్లించాలని తీర్పు ఇస్తే తన నియోజకవర్గంలోని ఫ్యాక్టరీని అలా చేయరాదనే ఉద్దేశ్యంతో నాడు బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డి ఎంతో వ్యవప్రయాసాలతో ఫ్యాక్టరీని పున:ప్రారంభించడం జరిగిందన్నారు. అలాంటి వ్యక్తిపై అరోపణలు చేయడం తగదని అవకతవకలు ఉంటే వాటిని బహిరంగపరచాలని కోర్టులో జరుగుతున్న సమస్యపై ఎలా మాట్లాడతారని వారన్నారు. నిజంగానే ఫ్యాక్టరీ కార్మికుల కోసం కర్నూలులో పోరాటం చేస్తామన్న మీరు 500 కుటుంబాల కోసం అమరణ నిరాహారదీక్ష చేసినా అభినందిస్తామని వారన్నారు. ఇకనైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలనా న్నరు. వారితో పాటు గోర్‌మాన్‌కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, గూని నాగరాజు, అబ్దుల్ హాక్, ఎద్దులన్న, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులున్నారు.

# గర్భిణీ,చిన్నపిల్లలందరికీ టీకాలు వేయించాలి

**– జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి**



**గోనెగండ్ల, మే,7,ప్రభాతవార్త**

గర్భిణీ,చిన్నపిల్లలకు అంటువ్యాధులు సోకకుండా ఉండేందుకు గాను ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్.రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయంలో గర్భిణీలకు,చిన్న పిల్లలకు వేసే టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధినిరోధక టీకాలు గర్భిణీ లను,చిన్న పిల్లలను అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయని కావున తల్లులు తమ పిల్లలకు సమయాను సారంగా వ్యాధినిరోధక టీకాలను వేయించాలని కోరారు. ఈ టీకాలు వేయించడం వల్ల భవిష్యత్‌లో ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పిస్తాయని తెలిపారు. అలాగే అమ్మాయికి 18 ఏళ్లు,అబ్బాయికి 21 ఏళ్లు వచ్చిన తరువాతనే వివాహం చేయాలని ఆయన సూచించారు. కావున ప్రతి ఒక్కరు బాల్యవివాహాలను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి హనుమంతు,ఆరోగ్య కార్యకర్తలు ప్రమీలకుమారి,ఆశా వర్కర్లు అమీనా,మైమున్,ఖలీల్ పాల్గొన్నారు.

# ఆదర్శం ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య



**– మాలమహానాడు వర్కింగ్ ప్రసిడెంట్ దస్తగిరి**

**బనగానపల్లె, మే 7, ప్రభాతవార్తః** ఆదర్శముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని మాలమహానాడు వర్కింగ్ ప్రసిడెంట్ దస్తగిరి అన్నారు. సంజీవయ్య 53వ వర్థంతి సందర్భంగా బనగానపల్లె పట్టణంలో బుధవారం మాలమహానాడు కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దస్తగిరి మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సంజీవయ్య స్నేహాశీలి, దేశభక్తుడు, దళిత బహుజనుల పక్షపాతి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు పి రామసుబ్బయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, మండల అధ్యక్షులు కె శివుడు, సిమెంట్‌నగర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలో ఘనంగా శ్రీబ్రహ్మం గారి 332వ ఆరాధనోత్సవాలు

**– భక్తులతో కిటకిటలాడిన బ్రహ్మంగారి ఆలయాలు**



**బనగానపల్లె, మే 7, ప్రభాతవార్తః** కాలజ్ఞాన తత్వవేత్త నడయాడిన బనగానపల్లె పట్టణంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 ఆరాధనోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆరాధనోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పట్టణంలోని బ్రహ్మంగారి ప్రథమ పీఠం, బ్రహ్మం గారి మఠం శ్రీగరిమిరెడ్డి అచ్చమాంబ దేవస్థానం రవ్వలకొండ క్షేత్రంపై కాలజ్ఞాన గుహాల సమీపంలో వెలసిన శ్రీవీరపయ్య దేవస్థానం వద్ద పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వైశాఖ శుద్ద దశిమిరోజున స్వామివారు సజీవసమాధి నిష్ఠ వహించిన పవిత్రమైన రోజు స్వామివారికి పవిత్రమైన రోజు కాబట్టి పంచామృతాభిషేకాలు, పల్లకీసేవ, మహాప్రసాద వితరణ కార్యక్రమాలను అయా దేవస్థానం మఠాధికారులు ఘనంగా నిర్వహించారు. అయా కార్య క్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, చిరంజీవి ఆచార్యులు, శ్రీజ్ఞానేంద్రస్వామి, శ్రీజ్ఞానేశ్వరీ మాత పాలక మండలి సభ్యులు పాలొన్నారు. ఈఆరాధనోత్సవాలను పురస్కరించుకొని రవ్వలకొండపై శ్రీవీరబ్రహేంద్ర స్వామి నిత్యన్నదానసత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీగరిమిరెడ్డి అచ్చమాంబ దేవస్థానంలో ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి 332వ జీవసమాధి జ్ఞాపిక జెండాను ధ్వజస్థంబానికి ఎగురవేసి మరో జెండాను మేళతాళాల మధ్య ఊరేగింపు జుర్రేరు గట్టున వెలసిన బ్రహ్మంగారి ప్రథమ పీఠమై బ్రహ్మంగారి నేలమఠం వద్దకు తీసుకొచ్చి ధ్వజస్థంబానికి ఎగురవేశారు. సాయంత్రం పల్లకీసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం సంతోషంగా ఉంది

**– ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి**



**ఆలూరు రూరల్, మే 7, ప్రభాతవార్త**

పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై ఇండియన్ ఆర్మీచేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం చాలా సంతోషమని ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి అనా న్నరు. బుధవారం ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్‌కు ముచ్చెమటలు పట్టించిన ఇండియన్‌ఆర్మీకి అభినందనలు తెలియజేశారు. ఉగ్రవాదమూకలపై ఇండియన్ ఆర్మీ తీసుకున్న నిర్ణయం సరైనదన్నారు. ఉగ్రవాదులు అనసవరంగా కాశ్మీర్‌లోని పర్యాటకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రతీకారంగా ఆర్మీ అధికారులు ఉగ్రవాదులకు దీటుగా గట్టిగా సమాధానం చెప్పారన్నారు. ఆర్మీ కేవలం సామాన్య పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ ఉగ్రవాదులను మాత్రమే ఇండియన్ ఆర్మీ ఏరిపారేస్తున్నదని ఎంఎల్ఏ తెలిపారు.

# సంగమేశ్వరంలో చలువ పందిళ్లు ఏర్పాటు



**కొత్తపల్లె, మే 7, ప్రభాతవార్తః** సంగమేశ్వరంలో ఎండ తీవ్రతకు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ పురోహితులు తేలకపల్లి రఘురామశర్మ చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. జూలై మాసం వరకు చలువ పందిళ్లు ఉంటాయన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నీరు, విద్యుత్, సౌకర్యంతో పాటు చలువు పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు.

# ఈకేవైసీ వేగవంతం చేయండి

**– తహసీల్దార్ నజ్మాభాను**



**హాలహర్వి, మే07, ప్రభాతవార్త;** గ్రామాల్లో ఈకేవైసీ వేగవంతం చేయాలని తహసీల్దార్ నజ్మాభాను ఆయా గ్రామాల వీఆర్వోలను ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయా గ్రామాల వీర్వోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీఆర్వోలు గ్రామాల్లో కార్డుదదారులతో ఈకేవైసీ చేయించాలని సూచించారు. రేషన్‌కార్డులో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటే అందరూ బయోమెట్రిక్ వేలిముద్రలు తప్పనిసరిగా వేయించాలని ఆదేశించారు. ఈకేవైసీ చేయకపోతే రేషన్‌కార్డులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు ఇంటింటికి తిరిగి ఈకేవైసీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ఐ మహేష్, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**కర్నూలు మున్సిపల్, మే 7, ప్రభాతవార్తః**

కర్నూలునియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు జాబితా నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు కోరారు. బుధవారం నగర పాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్వో మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు మార్పు, చేర్పులు, తొలగింపుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని దీనిని సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఏవరైనా చిరుమానా, పోలింగ్ బూత్ మార్పు, చనిపోయిన వ్యక్తుల ఓటరు తొలగింపుకు స్థానిక బిఎల్వోలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి తహశీల్దార ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

